# వార్త

రచన :
శ్రీ అడారి వెంకటరమణ

"నాన్న పోయాడు. వెంటనే బయల్దేరు" టెలిగ్రామిచ్చి పైకొచ్చాడు, విచారంగా శంకరం. కడుపులో యమ ఆకలిగా ఉంది. పోస్టాఫీసు ప్రక్కనే ఉన్న కిళ్ళీ బడ్డీలో ఒక సిగరెట్ కొని ముట్టించాడు. రోడ్డు మీద నడక మొదలెట్టాడు. ఆకలిగా ఉండడం మూలాన సిగరెట్ రుచించలేదు. సగం కూడా కాలకుండానే దూరంగా విసిరేసాడు. రోడ్డుమీద జనం సందడిగా అటూ ఇటూ తిరుగుతున్నారు. తనలాగే తండ్రిపోయిన వారు మాత్రం ఈ జనంలో ఉండి ఉండవొచ్చు గాక ఈ రోజే పోయినవారు మాత్రం ఈ జనంలో ఉండక పోవొచ్చు.

శంకరం నడుస్తున్నాడన్న మాటేగాని మనసు పరిపరి విధాలా పోతోంది. గాజులూ, బొట్టూ, పూలూ లేని అమ్మను తలచుకొంటే కడుపులో దేవినట్లుగా ఉంది. పోనీ వాటిని బలవంతంగా పట్టుబట్టి తనుంచేస్తే?... అసాధ్యం!! తరతరాలనుండీ ప్రేళ్ళు పాతుకుపోయిన దురాచారాన్ని తను పెకలించగలడా? సమాజాన్ని ధిక్కరించే శక్తి సామర్థ్యం తనకున్నాయా? అంతెందుకు... అసలు అమ్మ వొప్పుకుంటుందా?

'హల్లో శంకర్ ఎక్కడ్నుండి" ఆలోచనల్ని కట్టిపెట్టి అటు తిరిగి చూసాడు శంకరం. స్నేహితుడు నారాయణ

"పోస్టాఫీసునుండొస్తున్నాను. టెలిగ్రామిచ్చి" చెప్పాడు శంకరం.

"టెలిగ్రా మెక్కడికోయ్? ఏమిటి సంగతి?" అమాయకంగా అడిగిన అడిగిన నారాయణ ప్రశ్నకు సమాధానం చెప్తుంటే శంకరం గొంతు రుద్ధమయింది.

"మా నాన్నగారు పోయారు రాత్రి. మా అన్నయ్యకు టెలిగ్రామిచ్చాను."

"అయ్యో పాపం, ఎలా పోయారు?"

"గుండెపోటువల్ల. అప్పుడప్పుడొస్తుండేది. రాత్రి ఎక్కువగా వచ్చింది"

మరికొంతసేపు మాట్లాడుకొని చివరకు విడిపోయారు ఇద్దరూ. ఎదురుగా టీ స్టాల్లో 'టీ' త్రాగాలనిపించింది కాని కుదరదు. ఇంట్లో శవాన్ని పెట్టుకొని అలాంటి కక్కుర్తి పని చేయరాదుట.

రోడ్డు మీద ఎదురయిన ముగ్గురి మిత్రులకు తన తండ్రి పోయిన సంగతి చెప్పి మొత్తంమీద ఇల్లు చేరుకున్నాడు శంకరం.

అమ్మ మూర్తీభవించిన శోక దేవతలా కూర్చునుంది తండ్రి శవం ప్రక్క. నాన్నను చూస్తుంటే గుండె

---

"మీ కుటుంబాలంతా కలసి ఒక్కమాటి మీద నిలబడి మంచివాణ్ణి యెంచుకోవాలి!"

"నిత్తం. యీ పరియాయం, తప్పకుండా అలాగే సేస్తాం. ఏది సెప్యడానికి మాకు పాణాలుంటే కదా!"

"ఎల్లుండేకదా, యెలక్షన్!"

"అలాగా తప్పకుండా, యీ రాత్రే మీటింగడతాం!"

"ఇప్పటికే నా తోవి తేటలు తెచ్చుకుని, మీ బీద వాళ్ళలో ఒకణ్ణి నిజాయితీగలవాణ్ణి నిలబెట్టండి. మీ ఓట్లు వేసి గెలిపించి ప్రెసిడెంటు చేసుకోండి. దాంతో మీ స్థితిగతులు మార్తాయి" అన్నాడు మాష్టారు.

"బాబూ! మీరు సెప్పినట్టే. ఎల్లుండి ఎలకసన్లో మా ఓణ్ణి నిలబెడతాం. ఈయేల మాతోట్లో మీటింగ్ సేసుకుంటాం!

"ఆ సంగతి మెల్లగా ఆనోట ఆనోట ప్రెసిడెంట్ చెవిలో పడింది. ఆ యెదురు తిరిగే వాడికి కబురు పెట్టేడు...అంతే, ఆ రోజు మాటలు యీ రోజు వరకూ మరి లేవు.

"ఇదంతే!" అనుకున్నారు మేష్టారు. ప్రక్క మేష్టారులో మన 'కోపరేటివ్ స్టోర్' లా వుంది. క్రొత్త కొల్లేరు కొత్తపల్లి గ్రామ పరిస్థితి అన్నారు.

ఎల్లప్పుడూ 'ఉషా' బనియన్లనే వాడండి.



తరుక్కుపోతోంది శంకరానికి. ఏమూలో దాగిన బాధ వెలిగ్రక్కేసాడు ఏడుపు ద్వారా. చిన్న పిల్లాడిలా ఏడుస్తున్న శంకరాన్ని సముదాయిస్తున్నారు అక్కడికి చేరిన చుట్టుప్రక్కల వాళ్ళు.

సాయంత్రం నాలుగవుతోంది కాని అన్నయ్య జాడ కనిపించలేదు. శంకరంలో ఆథారం ఎక్కువవుతోంది. అన్నయ్య వొస్తే దహన క్రియలు జరిపించెయ్య వచ్చు. ఆరుగంటల వరకూ ఎదురు చూసారు రామ్మూర్తి కోసం రాలేదు. ఏం చెయ్యాలో పాలుపోక కాలు గాలిన పిల్లిలా తిరుగుతున్నాడు శంకరం. తల్లిదండ్రులంటే పూర్తిగా భయం లేకుండా తిరిగాడు ఇంత కాలం ఇంట్లో వొద్దంటున్నా మేరీని పెళ్ళి చేసుకున్నాడు. అప్పుడే తండ్రికి మొదటిసారిగా గుండె నొప్పి రావడం. అయిపోయిందేదో అయిపోయింది. తండ్రికి తల కొరివి పెట్టడానికయినా త్వరగా వస్తే బాగుండును. తనొక్కడూ ఎంతకని సరిపెట్టుకోగలడు?

ఆ రాత్రంతా రామ్మూర్తికోసం ఎదురు చూస్తూనే గడిపేసారు అందరూ, ఉదయాన్నే దహన క్రియకు శంకరాన్ని పూనుకొమ్మన్నారు. మహాలక్ష్మమ్మ ససేమిరా వొప్పుకోలేదు. పెద్దాడుండగా మరొకడి చేత ఆ పని చేయిస్తే సహించనంది. పెద్దాడు మరి రాలేదు ఇంకా. ఇంట్లో శవాన్ని పెట్టుకొనే రెండో తారీఖు గాబట్టి జీతాలందుకోవడానికి ఆఫీసు కెళ్ళాడు శంకరం. జీతం అందుకొని వారం రోజులు శెలవు పెట్టి ఇంటికొచ్చాడు ఈ సాయంత్రానికయినా అనయ్య వస్తాడనే నమ్మకంతో అందిన జీతం డబ్బులతో మిగతా సరంజామాను సిద్ధం చేసాడు శంకరం. క్రితం రోజు ఉదయం నుండీ ఏమీ తినలేదు ఇంట్లో వాళ్ళు. తనైతేమటుకు కాఫీ మూడుసార్లు త్రాగాడు.

తండ్రి శవం చెడువాసన కూడా వేస్తోంది. మధ్యాహ్నానికి కూడా రామ్మూర్తి రాలేదు. తల్లి ఎంత వారించినప్పటికీ వినకుండా శంకరం సిద్ధమయ్యాడు తండ్రి దహన క్రియకు. తల్లి ఎన్ని శాపనార్థాలు పెట్టినప్పటికీ ఆగలేదు దహన క్రియ.

దహనక్రియ పూర్తి చేసి ఇంటికొచ్చారు. తమకోసం కాకపోయినప్పటికీ వచ్చిన బంధువులకోసమయినా వంట చేయక తప్పదు కాబట్టి ఆ పనికి ప్రక్కింటావిడ తయారు పడ్డది. మంచంమీద వరండాలో తండ్రి తాలూకా స్మృతుల్లో ఉన్నాడు శంకరం పొట్లంలోని పప్పుని చేటలోనికి వొంపి దూరంగా విసిరివేసింది కాగితాన్ని ప్రక్కింటావిడ. అటు పోతున్న కుక్క తోక మీద పడిందా కాగితం, ఆ కుక్క శంకర ముందునుండిపోతోంది. కుక్కను చూసి అదిలించాడు శంకరం. కుక్క తోక మీది కాగితం జారిపోయింది కుక్క పారిపోవడంతో. ఆ కాగితాన్ని చేతిలోనికి తీసుకున్నాడు శంకర చూద్దామని. దాని మీద "పట్టపగలు దొంగతనం" అని చూసి చదువడం మొదలు పెట్టాడు "యలమంచిలి నుండి పోస్ట్ బ్యాగ్‌ను సబ్ ఆఫీసు డిమిలికి తీసుకుపోతున్న రన్నర్‌ను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కొట్టి దానిలోని జీతాల డబ్బును, మరికొన్ని ఉత్తరాలను పట్టుకుపోయినట్లు అధికార వర్గాల ద్వారా తెలియ వచ్చింది" అని రాసుంది. శంకరం నిశ్చేష్టుడయ్యాడు. అన్నయ్య ఉంటున్నది 'డిమిలి' లోనే.

అతి త్వరలో...
వెలువడుతోంది!!
భాస్కర్ గారి
కొన్ని నిజాలు
(ఒక చక్కని - చిన్న గ్రంథం)
వెల రూ. 1-50
వివరములు
వచ్చే నెల సంచికలో.